## విద్యార్థులకు ప్రగతి పత్రాల పంపిణీ


ప్రగతి పత్రాలు అందిస్తున్న డీఈవో

సోన్, ఏప్రిల్ 23 : నిర్మల్ మండలం న్యూపోచంపాడ్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పీటీఎంలో నిర్మల్ డీఈవో రవీందర్‌రెడ్డి విద్యార్థులకు ఆన్‌లైన్ ప్రగతి పత్రాలను మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు రాజేశ్వర్, ప్రవీణ్‌కుమార్, డీసీఈబీ కార్యదర్శి భానుమూర్తి పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

All the general public here by informed that **Sri Anugu Laxma Reddy Aliyas Laxman S/o. Rajanna,** Occ: agriculture, R/o.H.No.3-446/2, Chityal Village, Mandal & Dist. Nirmal, Telangana State intended to deposit his title deeds of the over the property of the plot No 5 in S.Y No.1365 & 1366/3 total admeasuring area 40'x45'= 1800.00 Sq.feet =200.00 Sq.Yards =167.22 Sq.meters situated at Nirmal, Dist.Nirmal, Telangana State which is bounded by East: plot No.4 West: 25' wide road, North: 25' wide road South: Open place of Others in Sy.No. 1365 At present **Sri.Anugu Laxma Reddy Aliyas Laxman S/o. Rajanna** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch Nirmal for the purpose of small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation or mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered. Hence this notice.

**Sd/- J.KRISHNA MOHAN RAO,** Advocate
Shastrinagar, South Nirmal,
Dist. Nirmal 504106, Cell: 99592 98938.

**PUBLIC NOTICE**

All the general public here by informed that **BALYALA RAMESH S/o. NAGA LINGAM**, Occ: Carpenter, R/o. H.No. 2-7/1, Kotha Tharlapad Village, R/M Khanapur, Dist. Nirmal intended to deposit his title deeds of the over the property of the plot Nos 19 part and 20 part in Sy.No.182/^A, total admeasuring area 17.6'X46 =805 Sq.feet =89.44 Sq.Yards =74.78 Sq.meters situated at Thimmapur Village, R/M Khanapur, Dist. Nirmal, Telangana State which is bounded by East: plot of Podduturi Gopal Reddy, West: 5' wide drainage, North: house no.19-147/1 and South: 16' wide road. At present **Sri.Balyala Ramesh S/o. Nagalingam** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s.Shriram Finance Ltd., Branch Nirmal for the purpose of small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation or mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered. Hence this notice.

**Sd/- J.KRISHNA MOHAN RAO,** Advocate
Shastrinagar, South Nirmal,
Dist. Nirmal 504106, Cell: 99592 98938.

## ఆర్థిక సాయం

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 23: మండల కేంద్రంలోని వనవాసీ కళ్యాణ పరిషత్ ఆవరణలో రోజువారీ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న బాలాజీ చెల్లి పెండ్లి కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుసుకున్న ఇంద్రవెల్లి గ్రామపటేల్, పీఏసీఎస్ చైర్మన్ మారుతి పటేల్‌డోంగ్రే వారి వద్దకు వెళ్లి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## అనాథకు చేయూత

బోథ్, ఏప్రిల్ 23 : బోథ్‌లోని శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యార్థులు మంగళవారం అనాథ పిల్లలకు తమ వంతు చేయూత అందించారు. విద్యాసంవత్సరం ముగింపు సందర్భంగా వారం రోజులుగా పాఠశాలలోని విద్యార్థులు పాకెట్ మనీని జమ చేశారు. హైదరాబాద్‌లోని ప్రగతి ఫౌండేషన్ అనాథాశ్రమానికి విరాళంగా పంపించారు. ప్రధానోపాధ్యాయుడు రాజేందర్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఎడ్లు మృతి

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 23 : సాలేవాడ(బీ) పంచాయతీ పరిధి మోతీరాం గూడలో రైతు మెస్రం మెంగుకు చెందిన ఎడ్లు మంగళవారం విద్యుదాఘాతంతో మృతి చెందాయి. సోమవారం రాత్రి ఈదురుగాలుల వర్షానికి గ్రామ సమీపంలోని పంటపొలాల్లో కరెంట్ వైర్లు తెగిపడ్డాయి. అదే క్రమంలో మేత మేస్తూ ఎడ్లు విద్యుత్ వైర్లకు తగిలి మృతి చెందాయి. వాటి విలువ రూ.1.20 లక్షలు ఉంటుందని తెలిపారు.


బోథ్ : సాకెరలో పూజలు చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్


ఖానాపూర్ టౌన్ : పూజలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్

# ఘనంగా హనుమాన్ జయంతి

**ఆలయాల్లో పూజలు.. అన్నదానాలు**

నిర్మల్ అర్బన్/నిర్మల్ టౌన్/కుంటాల/ముథోల్/ఖానాపూర్ టౌన్/ఖానాపూర్ రూరల్/భైంసా/దస్తురాబాద్/సోన్/సారంగాపూర్/కడెం/నర్సాపూర్(జీ)/బాసర/కుభీర్/తానూర్, ఏప్రిల్ 23 : ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానాలు నిర్వహించారు. నిర్మల్‌లో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, డీసీసీ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు పూజలు నిర్వహించారు. అలాగే పట్టణంలో పల్లకీసేవ నిర్వహించి, ర్యాలీ తీశారు. కుంటాల వీర హనుమాన్ ఆలయం నుంచి భక్తులు శోభాయాత్రగా పొర్లు దండాలు చేసుకుంటూ వెళ్లారు. కాగా, బుధవారం కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామ కమిటీ తెలిపింది. ముథోల్‌లో ఉట్టి కొట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీ అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఖానాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు భారీ మెజార్టీతో గెలువాలని ఆకాంక్షించారు. మండలంలోని మస్కాపూర్‌లో 4 గంటల పాటు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. భైంసా పట్టణంలోని దక్షిణముఖ హనుమాన్ ఆలయంలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రత్యేక పూజలు చేశారు. దస్తురాబాద్ మండలంలో హనుమాన్ దీక్షాపరులు ప్రత్యేక పూజలు చేసి, మాల విరమణ కోసం కొండగట్టుకు బయల్దేరారు. సోన్, సారంగాపూర్, నర్సాపూర్(జీ)మండలాల్లో ఘనంగా నిర్వహించారు. కడెం మండలం పెద్దూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో 40వ వసంతాల వార్షికోత్సవం, జయంతి వేడుకలు నిర్వహించారు. బాసరలోని వేద భారతి పీఠం ఆధ్వర్యంలో 120 మంది ఆటో యూనియన్ సోదరులకు వేద విద్యానంద గిరి స్వామిజీ నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కుభీర్‌లో హిందూవాహిని ఆధ్వర్యంలో గ్రామస్తులు, యువకులు, మహిళలు భారీ శోభాయాత్ర నిర్వహించారు. తానూర్‌లో సాయిబాబా ఆలయం నుంచి హనుమాన్ విగ్రహాన్ని ట్రాక్టర్‌పై ఉంచి డీజే చప్పుళ్ల నడుమ శోభాయాత్ర నిర్వహించారు.

**ఆదిలాబాద్ జిల్లాలో..**

బోథ్/ఉట్నూర్/ఉట్నూర్‌రూరల్/నేరడిగొండ/ఇంద్రవెల్లి, ఏప్రిల్ 23 : బోథ్ మండలం సాకెర గ్రామం, నేరడిగొండలోని హనుమాన్ ఆలయాల్లో, రాజురా గ్రామంలోని జగదాంబదేవీ, సేవాలాల్ మహారాజ్ ఆలయాల్లో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్రలో పాల్గొన్నారు. అలాగే ఉట్నూర్ మండలం లక్కారం గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్రను ప్రారంభించారు. ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్, సీఐ మొగిలి, ఎస్ఐ మనోహర్ శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇంద్రవెల్లి మండలం హర్కాపూర్‌తండాలో జాదవ్ విఠల్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, బోథ్ జడ్పీటీసీ ఆర్ సంధ్యారాణి, ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందరం, ఉట్నూర్ వైస్ ఎంపీపీ దావులే బాలాజీ పాల్గొన్నారు.


ఇంటికి వెళ్తున్న విద్యార్థులు


బస్టాండ్‌లో రద్దీ

## విద్యార్థుల ఇంటిబాట..

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 23 : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం నుంచి సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు మంగళవారం ఇంటిపట్టారు. నిర్మల్, ఖానాపూర్, ఇచ్చోడ, ఆదిలాబాద్, మంచిర్యాల, కాగజ్‌నగర్, భోథ్, ముథోల్, భైంసా తదితర ప్రాంతాల పిల్లలను తీసుకెళ్లేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చాడు. దీంతో నిర్మల్ బస్టాండ్ రద్దీగా మారింది. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బస్టాండ్, ప్రధాన కూడళ్లు కిటకిటలాడాయి. పిల్లల స్కూల్ బ్యాగులు, ట్రంకు పెట్టెలు మోస్తూ తలిదండ్రులు కనిపించారు. కాగా, బస్సులు సరిపోకపోడంతో ఇబ్బందులుపడ్డారు.

## పిల్లలకు మనోధైర్యం ఇవ్వాలి

భైంసా, ఏప్రిల్, 23 : తల్లిదండ్రులు పిల్లలకు మనోధైర్యం ఇవ్వాలని జిల్లా మెంటల్ హెల్త్ అధికారి, సైకియాట్రిస్ట్ సురేశ్ అల్లాడి అన్నారు. ప్రభుత్వ ఏరియా దవాఖాలో మంగళవారం ఆయన మాట్లాడారు. రాబోయే పదోతరగతి, ఇంటర్ పరీక్షా ఫలితాలను దృష్టిలోపెట్టుకొని తక్కువ మార్కులు వస్తే విద్యార్థులు అఘాయిత్యాలకు పాల్పడకుండా ఉండేలా చూడాలన్నారు. ఈయనతో పాటు ఏరియా దవాఖా సూపరింటెండెంట్ కాశీనాథ్ తదితరులున్నారు.

## డిగ్రీ కళాశాలలో జాతీయ సదస్సు

భైంసా, ఏప్రిల్ 23 : పట్టణంలోని గోపాల్‌రావు పటేల్ డిగ్రీ కళాశాలలో 'వ్యవసాయ వైవిధ్యం, భారత ఆర్థిక వ్యవస్థలో కొత్త పోకడలు' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐసీఎస్ఆర్ఆర్, ఎస్ఆర్సీ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి హాజరై, మాట్లాడారు. భారత దేశంలో ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కావడానికి, వ్యవసాయ రంగం ద్వారా ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేసుకునేందుకు వివిధ రకాల కొత్త పోకడలు, నూతన ఆవిష్కరణలను తెలియజేసేందుకు ఈ జాతీయ సదస్సు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, జాతీయ సదస్సు కన్వీనర్ డా. ఎం. సరస్వతి, అధ్యాపకులు మురళి, మధు, రాజు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల సమావేశం వాయిదా

సోన్, ఏప్రిల్ 23 : సోన్ మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీడీవో సురేశ్ మంగళవాం ఒక ప్రకటనలో తెలిపారు. సోన్ మండల కేంద్రంలోని పంచాయతీ సమావేశ హాలులో నిర్వహించే సమావేశానికి సభ్యులు హాజరుకాకపోవడంతో వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

## మొసలిని పట్టుకున్న అధికారులు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 23 : నిర్మల్ పట్టణం వెంకటాపూర్ కాలనీలోని వ్యవసాయ బావిలో మొసలిని మంగళవారం అటవీ శాఖ అదికారులు పట్టుకున్నారు. స్థానికులు వనిల్, కౌన్సిలర్ శ్రీకాంత్ సాయంతో అటవీ శాఖ అధికారులు సంతోష్, స్వేత దానిని పట్టుకొని డ్యాంలో వదిలేశారు. సురేశ్, గంగన్న తదితరులున్నారు.

## బోరుకు మోటరు అమర్చారు..

- 'నమస్తే'కు స్పందన


బోరుకు మోటరు అమర్చడంతో పారుతున్న నీరు

సోన్, ఏప్రిల్ 23 : నిర్మల్ మండలం రాణాపూర్ గ్రామంలో భూగర్భజలాలు అడుగంటి, బోర్లు వట్టిపోయి గ్రామస్తులు అవస్థలు పడుతున్నారని ఇటీవల 'నమస్తే'లో 'జలగోస' అని ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు మంగళవారం ఓ బోరుకు మోటరు బిగించి, గ్రామానికి నీటిని సరఫరా చేశారు.

## రేషన్ బియ్యం పట్టివేత

ఖానాపూర్ టౌన్, ఏప్రిల్ 23 : ఖానాపూర్ పట్టణంలోని పద్మావతినగర్‌లో వేర్వేరు చోట్ల అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది అందిన సమాచారం మేరకు పద్మావతినగర్‌లో లక్ష్మణ్, కడమంచి గంగాధర్, పాతం పోశెట్టి, గడ్డం ప్రభాకర్ నుంచి 55 క్వింటాళ్ల(110 సంచుల) పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ లింబాద్రి తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## దుకాణంలోకి దూసుకెళ్లిన కారు

కడెం, ఏప్రిల్ 23 : మండలంలోని ధర్మాజీపేటలో మంగళవారం ఉదయం నలిమెల అనిల్ అజాగ్రత్తగా, అతివేగంగా కారు నడుపడంతో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి, దుకాణంలోకి దూసుకెళ్లిందని ఎస్ఐ కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు. ఈ సమయంలో సమీపంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. డ్రైవర్‌కు, పక్కనే ఉన్న శివానంద్ తలలకు గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అంగన్‌వాడీలో వార్షికోత్సవం

గుడిహత్నూర్, ఏప్రిల్ 23 : గురుజ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలకు ఆటపాటలు నిర్వహించడంతో పాటు వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం అభినందనీయమని ఎంపీడీవో అబ్దుల్ హై అన్నారు. మెనూ ప్రకారం గర్భిణులు, బాలింతలు, పిల్లలకు భోజనం పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయశ్రీ, పంచాయతీ కార్యదర్శులు, మహిళలు పాల్గొన్నారు.

## పంటల పరిశీలన

ముథోల్, ఏప్రిల్ 23 : ముథోల్‌తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రాత్రి వడగండ్ల వాన కురిసి నష్టపోయిన పంటలను భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి పరిశీలించారు. పంటలతో పాటు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని పరిశీలించారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులు ఇబ్బంది పడవద్దని సూచించారు. నష్టపోయిన పంటలను సర్వే చేసి, ఉన్నతాధికారులకు నివేదికను చూపిస్తామని తెలిపారు. అలాగే కేంద్రాల్లో వచ్చిన వడ్లను వెంటనే తూకం వేసి ఎప్పటికప్పుడు తరలించేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం విట్టోలిలోని రైస్‌మిల్లును పరిశీలించారు. ఈయన వెంట తహసీల్దార్ విట్టల్, ఆర్ఐ నారాయణ తదితరులున్నారు.

## ఆయిల్‌పామ్ సాగుపై అపోహ వద్దు

తాంసి, ఏప్రిల్ 23 : ఆయిల్ పామ్ సాగుపై రైతులు అపోహ వీడి సాగు చేయాలని ఉద్యానవన శాఖాధికారి సుధాకర్ సూచించారు. హస్నాపూర్ గ్రామానికి చెందిన రైతు పోతకంటి నవనీత రెడ్డి పొలంలో వేసిన ఆయిల్ పామ్ మొక్కలను నీటి ఎద్దడి కారణంగా తొలగించాడు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా మేనేజర్ కల్యాణ్ రెడ్డి, క్లస్టర్ అధికారి రమేశ్, ఏఈవో యోగేశ్, ఉద్యానవన శాఖాధికారి సుధాకర్‌తో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. మొక్కల సంరక్షణ, ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మరమ్మతులు వెంటనే చేయాలి

ఖానాపూర్ రూరల్, ఏప్రిల్ 23 : అమ్మ ఆదర్శ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులను వెంటనే చేయాలని ఖానాపూర్ మండల ప్రత్యేకాధికారి సీపీవో బాబురావు అన్నారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. సూర్జాపూర్, మస్కాపూర్, బుడిగ జంగం వాడ పాఠశాలల్లో మరమ్మతులు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునిత, పీఆర్‌జేఈ అన్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిత దేవి, లింగమూర్తి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!

★సాయిచంద్ర మోటార్స్ హీరో షోరూం నిర్మల్‌లో పనిచేయుటకు సేల్స్& సర్వీస్ సూపర్‌వైజర్స్ కావలెను. కనీసం 1 సం॥అనుభవం కలిగి సిస్టమ్ నాలెడ్జ్ ఉండాలి. సంప్ర॥ సెల్: 6309840030, 6281639325
NTZ-324854

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-All

**CHANGE OF NAME**

I, SHIVARAJ MURALI (Old Name) Son of SHIVARAJ SHANKARAIAH (Old Name) H.No.19-42, Street Vidyanagar, Town and Mandal Khanapur, Nirmal District, do hereby declare that my name SHIVARAJ MURALI my father name SHIVARAJ SHANKARAIAH and my Mother name SHIVARAJ LAXMI are entered in my Passport No.G6610455 issued on 11-12-2007 valid upto 10-12-2017 issued at Hyderabad, From today I change my name as SIMHARAJULA MURALI my father name SIMHARAJULA SHANKARAIAH and my mother name SIMHARAJULA LAXMI. Hence I am declaring that from today I called as SIMHARAJULA MURALI S/o. SIMHARAJULA SHANKARAIAH Mother name SIMHARAJULA LAXMI (New name)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

## పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి


కుంటాల : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అహ్మద్ ఎజాజ్ ఖాన్

కుంటాల, ఏప్రిల్ 23 : పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎన్నికల నోడల్ అధికారి అహ్మద్ ఏజాజ్ ఖాన్ అన్నారు. టాయిలెట్లు, విద్యుదీకరణ లాంటి వసతులను మరింత మెరుగుపర్చాలని సిబ్బందికి సూచించారు. మంగళవారం కుంటాలలోని జడ్పీ ఉన్నత పాఠశాలలోని 66, 67, 68, 69, పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఆయన వెంట ఎంఈవో, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాటోలి ముత్యం, ఆర్ఐ అడెల్లు, కార్యదర్శి రాజాబాపు, బీఎల్‌వోలు స్వరూపారాణి, గుణసుందరి ఉన్నారు.

## మిషన్ భగీరథ గ్రిడ్ సందర్శన


మిషన్ భగీరథ గ్రిడ్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

భైంసా, ఏప్రిల్ 23 : పట్టణంలోని మిషన్ భగీరథ గ్రిడ్‌ను అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మంగళవారం సందర్శించారు. మిషన్ భగీరథ నీరు ఎలా అందిస్తున్నారో పరిశీలించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ నీరందేలా చూస్తామన్నారు. ఇదే విషయంపై బుధవారం మిషన్ భగీరథ అధికారులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈయన వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ సిబ్బంది, మిషన్ భగీరథ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధి కూలీలకు అవగాహన సదస్సు

ఎదులాపురం, ఏప్రిల్ 23 : ఉపాధి హామీ కూలీలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని మహిళా సాధికారత నిర్వాహకురాలు యశోద అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ రూరల్‌లోని అంకోలి, లోకారి గ్రామాల్లో సఖీ కేంద్రం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సఖీ కేంద్రం ద్వారా కౌన్సెలింగ్, న్యాయ, పోలీస్, వైద్య సహాయం, తాత్కాలిక వసతి కల్పిస్తామని తెలిపారు. గృహహింస, బాల్యవివాహాల చట్టం, సైబర్‌క్రైంపై అవగాహన కల్పించారు. సఖీ కేంద్రానికి వచ్చిన బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అత్యవసర సమయంలో 181, 100, 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో సఖీ కేంద్రం కేస్ వర్కర్ నాగమణి, ఉపాధి హామీ కూలీలు, అభ్యర్థులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేపటి వరకు ఓటర్ స్లిప్స్ పంపిణీ

ఎదులాపురం, ఏప్రిల్ 23 : ఈ నెల 25వ తేదీ వరకు ఓటర్ స్లిప్స్ పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు రిటర్నింగ్ అధికారి రాజర్షి షా అన్నారు. మంగళవారం అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్ పంచడంతో పాటు ఓటర్ గైడ్‌ను అందించాలన్నారు. గ్రామాల్లో, మున్సిపాలిటీలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ స్లిప్పుల పంపిణీలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఓటరుకు అందేలా బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా సెక్టోరల్ అధికారులను నియమించామని, పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు గ్రామాల్లో, మున్సిపాలిటీలోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకునేందుకు సన్నద్ధం కావాలని తెలిపారు. టెలికాన్ఫరెన్స్‌లో ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

**ఎంసీఎంసీ ద్వారా అనుమతి తీసుకోవాలి..**

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రచారాలకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) ద్వారా అనుమతి తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ప్రచారాలకు సంబంధించి ముందస్తు ఎంసీఎంసీ అనుమతి తీసుకోవాలని సూచించారు. అనుమతి తీసుకోకుండా ప్రసారం చేస్తే అభ్యర్థిపై ఐపీసీ సెక్షన్ 171హెచ్ ప్రకారం ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరిగినట్లు భావించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# గొడిసేర్యాల పాఠశాలలో స్నాతకోత్సవం


దస్తురాబాద్ : విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేస్తున్న హెచ్ఎం కోట వేణు


సోన్ : తల్లికి పాదపూజ చేస్తున్న విద్యార్థి

దస్తురాబాద్, ఏప్రిల్ 23 : దస్తురాబాద్ మండలం గొడిసేర్యాల ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం స్నాతకోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 7వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులతో పాటు, కింది తరగతి విద్యార్థులకు నిర్వహించిట్లు హెచ్ఎం బీ మల్లయ్య తెలిపారు. వేసవి సెలవులు రావడంతో చివరి రోజు పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వారితో కలిసి విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టీ గంగాధర్, కోట వేణు, నాయకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పోషకులకు పాదపూజ..**

సోన్, ఏప్రిల్ 23 : సోన్ మండల కేంద్రంలోని అభ్యాస గురుకులంలో విద్యార్థుల తల్లిదండ్రులకు పాదపూజ మహోత్సవం నిర్వహించారు. డైరెక్టర్ రమేశ్, వైస్ ప్రిన్సిపాల్ మమత, రజిత, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**గ్రాడ్యుయేషన్ డే..**

భైంసా, ఏప్రిల్ 23 : భైంసా పట్టణంలోని నారాయణ పాఠశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఎంఈవో సుభాష్ పాల్గొని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీత, డీజీఎం కరుణాకర్, కో-ఆర్డినేటర్ అజీమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలల పనులు పూర్తిచేయాలి


లక్ష్మణచాంద(మామడ) : విద్యార్థులతో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, డీఈవో రవీందర్‌రెడ్డి

లక్ష్మణచాంద(మామడ), ఏప్రిల్ 23 : పాఠశాలల పునఃప్రారంభంలోగా అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పూర్తిచేయాలని నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మామడ మండలం న్యూలింగంపల్లి ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. జిల్లాలోని ఏఈలు పాఠశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరాల మేరకు పనులు పూర్తిచేయాలని సూచించారు. అనంతరం పాఠశాల మరమ్మతుల కోసం తెచ్చిన సామగ్రిని పరిశీలించారు. అలాగే విద్యార్థులకు డీఈవో రవీందర్‌రెడ్డితో కలిసి ప్రగతి పత్రాలు అందించారు. ఆయన వెంట సెక్టోరల్ అధికారులు రాజేశ్వర్, ప్రవీణ్‌కుమార్, ఇంజినీరింగ్ అధికారులు, డీసీఈబీ కార్యదర్శి బానుమూర్తి, మాజీ సర్పంచ్ నూనెల గంగాధర్, వీవో చైర్మన్ నల్ల సాయవ్వ, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, పోషకులు పాల్గొన్నారు. అలాగే న్యూసాంగ్వీలో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడారు.

**ఎన్నిసార్లు చెప్పినా బియ్యం ఇవ్వరా..?**

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 23 : సీఎంఆర్ బియ్యం గడువులోగా ఇవ్వాలని పదేపదే చెప్తున్నా కొందరు రైస్ మిల్లర్లు ఇవ్వడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవరించడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లో అధికారులు, రైస్ మిల్లర్లతో సీఎంఆర్ బియ్యంపై సమీక్ష నిర్వహించారు. నిర్మల్‌లో వివిధ రైస్ మిల్లర్లకు కేటాయించిన సీఎంఆర్ బియ్యం గడువును ప్రభుత్వం ఎన్నోసార్లు పొడిగించినా కొందరు అప్పగించకపోవడంపై తీవ్రంగా మండిపడ్డారు. అలాంటి మిల్లర్లకు షోకాజు నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, అధికారులు నందిని, శ్రీకళ, రత్నకళ్యాణి ఉన్నారు.

## ప్రాణాలను కాపాడుకోవాలి

కుంటాల, ఏప్రిల్ 23 : కుంటాల బస్టాండ్ ఆవరణలో మంగళవారం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. భైంసా ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో విలేజ్ బస్ ఆఫీసర్ గుద్దేటి శ్రీనివాస్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది కేకే రెడ్డి, కేఎల్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈదురుగాలుల బీభత్సం

- నేలరాలిన మామిడి

ముథోల్, ఏప్రిల్ 23 : ముథోల్‌తో పాటు, ఎడ్‌బిడ్, విట్టోలి, ఆష్టా తదితర గ్రామాల్లో వడగండ్ల వాన రైతులను కోలుకోకుండా చేసింది. వరి, మక్క నేలకొరిగాయి. మామిడికాయలు నేలరాలాయి. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సర్వే చేయించి, పరిహారం అందించాలని కోరుతున్నారు.

## హమాలీవాడ పీహెచ్‌సీ తనిఖీ


రిజిస్టర్లను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్

ఎదులాపురం, ఏప్రిల్ 23 : మహిళల వ్యాధి తీవ్రత అధికంగా ఉంటే రిమ్స్‌కు రెఫర్ చేయాలని ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ సూచించారు. జిల్లా కేంద్రంలోని హమాలీవాడ పీహెచ్‌సీలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మంగళవారం ఆయ తనిఖీ చేశారు. రోగుల వివరాలను నమోదు చేసే రికార్డులను, సిబ్బంది పనితీరును పరిశీలించారు. మెరుగైన సేవలు అందించడానికి సూచనలు చేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ శ్రావ్యవాణికి వైద్యసేవలపై సలహాలు సూచనలు చేశారు.